# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

**అధికార నివేదిక**

OFFICIAL REPORT

శనివారం, మార్చి 19, 2016

**SATURDAY, 19th MARCH, 2016**

14వ శాసన సభ 7వ సమావేశం, వాల్యూం– 12 నంబరు– 4

**14TH L.A. 7 – SESSION, VOL— 12NO.-4**

శక సంవత్సరం–1937, పాల్గుణ–11

**11-** Palguna**, 1937 – S.E.**

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు– 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

**(ఏడవ సమావేశము ః పదవ రోజు)**

**శనివారం, మార్చి 19, 2016**

**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

# విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–38 |
| 4. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 38–39 |
| 5. | డిమాండ్స్ ప్రవేశపెట్టుట | ..... | 39–40 |
| 6. | సభా వాయిదా (మ.గం.12.03 ని.) | ..... | 40 |

**అనుబంధం:**

I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(12–37)

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**హైదరాబాద్**

**14వ శాసనసభ, 7వ సమావేశం**

**శనివారం 19వ తేది, మార్చి 2016**

*** * ***

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

*** * ***

మిస్టర్ స్పీకర్: నౌ క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం.2049 మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

(సభ ప్రారంభంకాగానే నల్లని దుస్తులు ధరించిన వైఎస్సార్ సీపీ సభ్యులు సార్ సార్ అంటూ వెల్ మరియు పోడియం వద్దకు వచ్చి కోర్టు తీర్పుకు అసెంబ్లీలో విలువలేదా అంటూ గౌరవ సభాపతిని అడగసాగారు.)

ప్రశ్న నెం.2049

సర్వశ్రీ/శ్రీమతి
గోరంట్ల బుచ్చయ్య చౌదరి,
బి.కె. పార్థసారథి,
తెనాలి శ్రావణ్ కుమార్,
తలారి ఆదిత్య,
అనిత వంగలపూడి,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విశాఖపట్నంలో ఇటీవలే జరిగిన 2016, సిఐఐ భాగస్వామ్య సదస్సులో వివిధ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల వివరాలు ఏమిటి ;

బి) రాష్ట్రానికి సమర్థ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేయడం కోసం, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

## సమాధానం

ఎ) పారిశ్రామిక రంగంలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల వివరాలను తెలిపే పట్టికను అనుబంధం - Iలో పొందుపరచడమయింది.

బి) ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలిపే పట్టికను అనుబంధం-IIలో పొందుపరచడమయింది.

ANNEXURE-I

(LAQ No.2049(Starred) given notice by Sri Gorantla Buchaiah Chowdary,MLA)

**The details of MOUs executed with different companies in recent CII partnership Summit 2016, Visakhapatnam pertaining to Industries sector**

| S.No | Company | Project Details | Investment in crs. | Employment | Districts |
|---|---|---|---|---|---|
| 1 | Essel Infra Projects Ltd | Renewable Equipment Mfg and Smart Industrial Parks | 73,500 | 1,00,000 | Across the State |
| 2 | Rastriyalspat Nigam Limited | 1.4.0 Mil Ton Steel Plant Expansion<br>2.Pelletization and Slurry Pipeline<br>3. Power Grid | 38,500 | 3,093 | Visakhapatnam |
| 3 | STEEL EXCHANGE INDIA LIMITED | Steel Plant | 7,937 | 1,500 | Vizianagaram |
| 4 | Essel Infra Projects Ltd | A & D, Smart Cities etc | 6,691 | 1,00,000 | Across the State |
| 5 | M/s.Reliance Defence Limited (CM) | Naval Shipbuilding | 5,000 | 10,000 | Visakhapatnam |
| 6 | JASAN INFRA PRIVATE LIMITED (Accord) | Fertilizer Plant | 5,000 | 5,000 | Prakasam |
| 7 | Amara Raja gruop | Electronics, Energy Storage, Automobile Accessories, IT & Telecom Accessories | 5,000 | 30,000 | A.P. |
| 8 | VG Natural Stone Industries Park | Mfg of machinery for processing of Natural stones; Processing of Granites, Marbles, Sand Stone, slates etc | 5,000 | 4,000 | Nellore |
| 9 | Indian Oil Corporation Limited | | 4,850 | 4,900 | Across the State |
| 10 | M/s Vyas Cancer Research Private Limited | Cancer Research Park | 3,035 | 12,000 | Visakhapatnam |
| 11 | GTB Associates | Hard Wood & Metal Furniture and Accessories manufacturing unit | 2,825 | 10,000 | |
| 12 | Trina Solar | Solar Manufacturing | 2,800 | 3,500 | |
| 13 | VEM Technologies | Integrated Aerocity | 2,135 | 2,150 | |
| 14 | Kothavalasa Infra Ventures (P) Ltd | Industrial Parks | 2,000 | 2,000 | Vizianagaram |
| 15 | Mohan Dwellings Private Limited | Composite Mega Textile Parks | 2,000 | 5,000 | Guntur/West Godavari |
| 16 | Sarda Metals | Ferro Alloy | 1,500 | 1,500 | Vizianagaram |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 17 | Longi Silicon | Solar Manufacturing | 1,500 | 1,000 | |
| 18 | KRIBHCO (KrishakBharti Cooperative Ltd.) | NPK fertilizer complex | 1,448 | 2,000 | |
| 19 | Nobel Electronic Manufacturing Clusters Pvt Ltd (BKPPL) | Electronic Park and units | 1,424 | 30,000 | Ananthapuramu |
| 20 | Bharat Forge Ltd. | Automotive complex consisting of Units | 1,400 | 3,000 | Nellore |
| 21 | Bharat Forge Ltd. | A&D Complex consisting of Units | 1,300 | 1,000 | Anantapur |
| 22 | M/s.Hindustan Coca-Cola Pvt. Limited | Greenfield Mega Mfg. Facility | 1,275 | 551 | Nellore |
| 23 | M/s.Hindustan Coca-Cola Pvt. Limited | Greenfield Mega Mfg. Facility | 1,275 | 551 | Visakhapatnam |
| 24 | Hareon Solar Power Private Limited | Solar cell Manufacturing plant | 1,200 | 1,000 | Visakhapatnam |
| 25 | Deccan Fine Chemicals (India ) Pvt. Ltd | Agro Chemicals | 1,200 | 700 | Visakhapatnam |
| 26 | Gitanjali Export Corporation Ltd | Gem &Jewellery Park | 1,142 | 14,000 | |
| 27 | Gamesa Renewable (P) Ltd | Integrated Manufacturing Unit (Wind Power) | 1,000 | 1,000 | Nellore |
| 28 | Ashok Leyland Limited | Body Building | 1,000 | 2,000 | Chitoor |
| 29 | Divis-Laboratories Limited | Pharmaceutical Unit | 790 | 3,800 | East Godavari |
| 30 | Greenply | MDF | 737 | 575 | Chittoor |
| 31 | M/s. Universal Coke & Power Limited (UPCL) | Non-recovery coke | 725 | 500 | Nellore |
| 32 | Mohan Spintex India Ltd. | Composite Mega Textile Parks | 600 | 2,000 | Krishna |
| 33 | Ms.ShriGovindaraja Textiles (P)Ltd | Textiles | 600 | 500 | Kadapa |
| 34 | REXAM HTW Beverage Can (India) Ltd | Beverage can manufacturing | 589 | 600 | |
| 35 | Arrow Cables Limited | Mfg of HT Cable | 510 | 400 | Visakhapatnam |
| 36 | Divis-Laboratories Limited (ExP) | Pharmaceutical Unit | 500 | 1,500 | Visakhapatnam |
| 37 | LNG BHARAT Pvt Ltd | provide LNG and regasified LNG | 500 | 1,000 | Across the State |
| 38 | M/s Vizag Profiles Pvt Ltd | Warehouses & Cold Chain Ware Houses | 500 | 400 | Visakhaptnam |
| 39 | Rising Star Mobile India Pvt. Ltd. | Manufacturing of Mobile Phones, Tablets, eReaders and other electronic devices | 500 | 2,000 | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 40 | M/s. Andhra Pradesh Aerospace & Defence Electronics Park Private Limited (EMPI Innovations Pvt.Ltd.,) | Aerospace . Defence & Electronics Park | 450 | 2,500 | Anantapur |
| 41 | Colgate Pamolive India Ltd | Toothbrush Manufacturing facility | 421 | 1,800 | Sri City, Chittoor |
| 42 | Guntur Textile Park Pvt Ltd | Textile Park | 420 | 2,960 | Guntur |
| 43 | Bobba Aviation Cargo and Ground Handling Services Private Limited | Aviation Cargo and Ground Handling Services | 400 | 3,000 | Visakhaptnam |
| 44 | M/s. ReddsonSeaamless Pipes Private Limited | Seamless Tubes & Pipes | 400 | 500 | Nellore |
| 45 | NCC Limited | Multi Product Industry Zone | 400 | 6,000 | Srikakulam |
| 46 | Laurus Labs Private Limited., (Expansion) | Bulk Drugs &Intermediates | 350 | 750 | Visakhapatnam |
| 47 | M/s. ITC Limited, SPSR Nellore | Unmanufactured Tobacco Handling & Storage facility | 350 | 100 | Nellore |
| 48 | Srikalahasthi Pipes Ltd (Exp) | Pipes | 350 | 500 | Chittoor |
| 49 | Tarakeswara Textile Park Pvt. Ltd | Greenfield Integrated Textile Park | 337 | 2,200 | |
| 50 | APARNA ENTERPRISES LIMITED | Ceramic Vitrified Tiles | 300 | 500 | East Godavari |
| 51 | Thermax Ltd. | Manufacturing set-up Capital Goods | 300 | 600 | Sri City, Chittoor |
| 52 | Ranga Particle Board | MDF | 280 | 750 | Prakasam |
| 53 | Saastha Warehousing Limited (Continental) | Logistic park | 265 | 500 | Nellore |
| 54 | Isuzu Motors India Pvt. Ltd | | 250 | 100 | Sri City, Chittoor |
| 55 | Dr. Reddy's Laboratories | Bulk Drugs Manufacturing | 250 | 500 | Srikakulam |
| 56 | M/s. Continental Warehousing Corporation Limited. | Mega Industrial Park | 230 | 1,500 | Chittoor |
| 57 | Vikram Solar (P) Ltd | Fab-III manufacturing unit of 300 MW | 220 | 1,500 | Sri City, Chittoor |
| 58 | Covalent Laboratories Pvt Ltd. | Manufacturing of Bulk Drugs (APIs) & Intermediates (2431TPA) | 220 | 1,100 | Srikakulam |
| 59 | Amaravathi Industries Association | Engineering | 200 | 2,000 | Krishna |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 60 | Hathors Food (p) Ltd | Food Park | 200 | 120 | Krishna |
| 61 | Srija Enterprises LLC | Tiles Manufacturing Unit | 200 | 1,600 | |
| 62 | DP Cocoa Products Pvt Ltd | manufacturing of cocoa powder | 190 | 150 | Nellore |
| 63 | M/s. Asian Granito India Limited. | Vitrified Floor Tile Plant. | 180 | 800 | Chittoor |
| 64 | AurobindoPharma Ltd Pronotor | Bulk Drugs Manufacturing | 159 | 500 | Visakhapatnam |
| 65 | Vasantha Industries (Expansion) | Spinning | 159 | 300 | |
| 66 | Sravan Shipping Services Pvt Ltd | Container Freight Station and Warehousing Complex | 156 | 1,500 | Visakhpatnam, East Godavari, Nellore |
| 67 | Preca Solutions India Private Limited | Manufacture of precast pre-stressed concrete elements | 151 | 380 | Guntur |
| 68 | NatcoPharma | Formulation Plant | 150 | 300 | Visakhapatnam |
| 69 | M/s. Contaniner Corporation of India, SPSR Nellore dt. | Multi Modal Logistic Park | 150 | 610 | Nellore |
| 70 | M/s Floera Ceramics Ltd | Ceramics and Vitrified Tiles | 150 | 550 | Chittoor |
| 71 | Britannia | Biscuits & Rusks Manufacturing | 145 | 1,000 | |
| 72 | M/s.Sudha Ceramics Pvt.Ltd. | Vitrified Tile Unit. | 140 | 500 | Chittoor |
| 73 | SAR DENIM PVT LTD | | 135 | 1,300 | Ananthapuramu |
| 74 | Sravan FTWZ Private Limited | FTWZ cum Logistics park | 128 | 500 | Visakhpatnam |
| 75 | M/s L.P.SunriseTexports | Textiles | 125 | 2,500 | Kurnool |
| 76 | M/s.Vijayanagar Food and Nutraceuticals Ltd | COCONUT PROCESSING | 125 | 750 | Srikakulam |
| 77 | A.P.J. Abdul KalamSwashakti Cooperative Industrial Estate Limited | | 120 | 2,250 | Krishna |
| 78 | M/s. KajariaBathware Pvt Ltd | Vitrified Tile Unit. | 115 | 662 | Chittoor |
| 79 | Bharat Petroleum Corporation Ltd | LPG Bottling | 112 | 50 | Visakhapatnam |
| 80 | M/s. FarmerinTechnik India Pvt.Lted | Special Value Chain Agri Industrial Cluster | 109 | 1,749 | Visakhapatnam |
| 81. | Avanti Feeds Limited | Feeds | 108 | 600 | Visakhapatnam, West Godavari, East Godavari |
| 82 | Sri Varun Logistics Park Private Limited | Logistics cum Warehousing Complex | 106 | 400 | Visakhpatnam |
| 83 | M/s BhavyaCements | Cement Grinding | 105 | 700 | Nellore |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 84 | SRI ANANDA SUBBARAYA WIRE PRODUCTS PVT LTD | Wire Drawing unit | 105 | 200 | Vizianagaram |
| 85 | MYM Engineering &Equipments | Manufacturing of grain silos, aqua and poultry feed ancillary machinery | 105 | 100 | Krishna |
| 86 | Axiom Energy Conversion Limited | Mobile Chargers Manufacturing | 100 | 2,000 | Chittoor |
| 87 | BMR Electricals Pvt Ltd | Mfg of High Power Transformers | 100 | 3,250 | Chittoor |
| 88 | Puzzolana Machinery Fabricators (Hyderabad) LLP | Aerospace & Defence | 100 | 200 | Ananthapuramu-Chittoor |
| 89 | Puzzolana Machinery Fabricators (Hyderabad) LLP | Heavy Minerals/ Beach Sand | 100 | 200 | Visakhapatnam/AP Coast |
| 90 | SOUBHAGYA CONFECTIONERY PVT LTD | Chacolates& Readymade Confectionary | 100 | 100 | Kurnool |
| 91 | Siflon Drugs (P) Ltd | Veterinary and Human APIs | 100 | 400 | Ananthapuramu |
| 92 | SOUTHERN FERRO STEELS LIMITIED | Foundry | 100 | 200 | Ananthapuramu-Chittoor |
| 93 | Surya Roshni Ltd | MS Black and GI pipes | 100 | 600 | Ananthapuramu |
| 94 | Texport Industries | Knitting & Garmenting | 100 | 2,000 | |
| 95 | Rising Star Mobile India Pvt. Ltd. | Mobile handset manufacturing unit | 100 | 2,000 | |
| 96 | AKR Textile | Garment manufacturing unit | 100 | 1,500 | Chittoor |
| 97 | AKR Fab Industries | Garment manufacturing unit | 100 | 750 | Chittoor |
| 98 | OWS Energy and Sevices (P) Ltd (Oil Field SEZ) | Petroleum & Gas Sector Specific SEZ | 75 | 50 | Visakhapatnam |
| 99 | VOVO TELECOM GROUP (Celkon) | Battery Packing, Molding, Injection Painting & Mobile phone R&D | 60 | 1,000 | Chitoor |
| 100 | Infra Bazzar Pvt Ltd (Puzzolana) | IT | 50 | 100 | Visakhapatnam |
| 101 | Siflon Drugs and Pharmaceuticals (P) Ltd | Veterinary and Human pharmaceuticals | 50 | 250 | Ananthapuramu |
| 102 | Hayagreeva Bio Organics Pvt Limited | Bio agents and pro biotics | 50 | 150 | Visakhapatnam/Chittoor |
| 103 | LXS SHENZHEN (Gelkon) | Packaging & Printing | 50 | 500 | Chitoor |
| 104 | Sipra Labs Ltd. | Pharmaceutical manufacturing and Research | 45 | 200 | Visakhapatnam |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 105 | M/s. Delta Biopharma Pvt Ltd | Pharma / Biotech | 44 | 105 | Nellore |
| 106 | M/s BACHAWAT ENTERPRISES | Food Processing | 25 | 30 | Sri City, Chittoor |
| 107 | M/s NUCLEUS SATELLITE | Communication Equipment | 25 | 250 | Sri City, Chittoor |
| 108 | M/s.Umapathi Natural Products | Natural Products | 20 | 40 | Sri City, Chittoor |
| 109 | Aohai Group (Celkon) | Power Adapter, Mobile Phone Charger | 20 | 500 | Chitoor |
| 110 | BKPPL (Royal Electric Wires Pvt Ltd) | Inland Container Depot | 20 | 150 | Ananthapuramu |
| 111 | M/s MSR GARMENTS | Apparel Manufacturing | 10 | 50 | Sri City, Chittoor |
| 112 | M/s VAL MET | Engineering | 10 | 30 | Sri City, Chittoor |
| 113 | Red Star Plastic (P) Ltd | PVC Edge Banding Tapes | 10 | 50 | Sri City, Chittoor |
| 114 | M/s Aero Piston | Auto Components | 5 | 80 | Sri City, Chittoor |
| 115 | GuizhouKailin International Trading Co. Ltd | Fertilizer and infrastructure related projects | | | |

## అనుబంధం - II

### శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, ఎంఎల్ఏ ఇచ్చిన నోటీసులోని శాసనసభ ప్రశ్న నెం.2049కి అనుబంధం

రాష్ట్రానికి సమర్థ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వ్యాపారం చేయడాన్ని సులభతరం చేయడం కోసం ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంటున్నది :

1. అన్ని ఆమోదాలు, నిరభ్యంతర ధృవపత్రాలు, లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, కార్యవిధానాలు, అవసరమైన డాక్యుమెంటేషన్ల సమగ్ర చెక్ లిస్ట్‌తో సహా, ఏకీకృత పోర్టల్‌పై ఆన్‌లైన్ ద్వారా తమ వ్యాపారాన్ని చేసుకునేందు కోసం పారిశ్రామికవేత్తలందరికి అవసరమైన సమాచారాన్ని సమకూర్చడం.

2. పేమెంట్ గేట్-వేతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారాలు, దస్తావేజులను దాఖలు చేసేందుకు వీలు కల్పించడం.

3. వివిధ క్లియరెన్సులు / ఆమోదాలను పొందేందు కోసం దాఖలు చేయవలసి ఉన్న డాక్యుమెంట్ల సంఖ్యను తగ్గించడం ద్వారా ప్రక్రియలను సరళతరం చేయడం.

4. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా జిఐఎస్ ఆధారిత ఆన్‌లైన్ ల్యాండ్ బ్యాంక్ / భూమి కేటాయింపు.

5. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 21 రోజుల లోపల 24 పారిశ్రామిక క్లియరెన్సులు / ఆమోదాలను సమకూర్చడం.

6. నిర్దేశించిన కాల పరిమితుల లోపల ఆమోదాలను జారీ చేసేటట్లు చూడటానికి మరియు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఇబ్బందుల పరిష్కార వ్యవస్థను కూడా సింగిల్ డెస్క్ పోర్టల్ క్రమం తప్పకుండా పర్యవేక్షించడం.

7. కొన్ని కేసులలో స్వయం ధృవీకరణ విధానం, మూడో పార్టీ ధృవీకరణను ప్రవేశ పెట్టడమయింది.

8. ఆరు కార్మిక చట్టాల క్రింద వ్యాపార సంస్థల ఉమ్మడి ఏకీకృత రిజిస్ట్రేషను చేయడం.

9. తనిఖీ బృందంచే సరళీకృత తనిఖీ కార్యవిధానాలు. యాదృచ్ఛిక తనిఖీలు, కంప్యూటీకరించిన కేటాయింపులు.

10. జారీ చేస్తున్న డిజిటల్ సంతకంతో ప్రామాణీకృత ఆమోద నమూనా పత్రాలు, ఆమోదాలను జారీ చేయడమవుతున్నది.

11. ఫైళ్ల ప్రాసెసింగులో జాప్యాన్ని నివారించడానికి ఇ-కార్యాలయాన్ని అమలు చేయడం.

12. డౌన్ లోడ్ చేయదగిన, నిర్ధారణకు వీలైన ఆమోద లేఖలు, ధృవపత్రాలను అమలుచేయడమవుతున్నది.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండీ.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, రాష్ట్ర పునర్విభజన తర్వాత పారిశ్రామికంగా వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్‌లో..

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు 'కోర్టు తీర్పుకే అసెంబ్లీలో విలువలేదా? సిగ్గు సిగ్గు'; 'న్యాయస్థానం తీర్పును గౌరవించాలి'; 'గౌరవించాలి గౌరవించాలి కోర్టు తీర్పులను గౌరవించాలి'; 'ప్రజాస్వామ్యాన్ని గౌరవించని ప్రభుత్వం నశించాలి'; 'We want justice'; 'గౌరవ న్యాయస్థానం తీర్పును గౌరవించాలి'; 'ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి'; 'న్యాయస్థానం తీర్పులకు అసెంబ్లీలో అవమానం? సిగ్గు సిగ్గు'; అంటూ పలురకాల నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారు మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.. ఇది పద్ధతి కాదు, దయచేసి కూర్చోండి.. Please be seated.. నో.. దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రాష్ట్ర పునర్విభజన తర్వాత పారిశ్రామికంగా వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడం కోసం అదేవిధంగా గత 10 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో neglect చేయబడ్డ సర్వీస్ సెక్టారుని తిరిగి ఉన్నత స్థానానికి తీసుకొచ్చి, పరిశ్రమలను ఆకర్షించడం కోసం..

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ః దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు )

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, పరిశ్రమలను ఆకర్షించడం కోసం కొన్ని కార్యక్రమాలను చేయవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు నూతన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపట్టడం కోసం స్వదేశంలోనూ, విదేశాలలోనూ..

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ః దయచేసి కూర్చోండి.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు మరియు సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, స్వదేశంలోనూ, విదేశంలోనూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలోనూ వారిని కలిసి..

MR.SPEAKER(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి): Please follow the Agenda. దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, వారిని కలిసి మన ప్రాంత అభివృద్ధికి పెట్టుబడులను ఆహ్వానించిన సందర్భాలను మనం చూశాం. అదేవిధంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు కూడా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తిరిగి అక్కడ అనేక MOUలు చేసుకొంటూ లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు భారతదేశానికి రావడం కోసం వారు ప్రయత్నం చేస్తుంటే దానికి తగ్గ దీటుగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమాలు చేస్తున్నారు..

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు మరియు సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ః దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడ్డ ప్రాంతాలకు సమాన అవకాశాలు ఇవ్వడం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారో మనందరికీ తెలిసిందే.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "We want justice" అంటూ నినాదాలు చేయసాగారు)

రాయలసీమలో గాని, ఉత్తరాంధ్రలో గాని, లేక కోస్తాలో నడిబొడ్డున ఉన్న వెనుకబడిన ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో గానీ ఏవిధమైన కార్యక్రమాలు చేపడుతున్నారో ఈమధ్య కాలంలో CII భాగస్వామ్య సదస్సులో తీసుకున్న నిర్ణయాలు ఏంటి, అవి ఏయే ప్రాంతాలకు ఎన్ని ప్రాజెక్టులు

వస్తున్నాయి అంటే  మనకు తెలిసినంతవరకూ రూ.4,72,000 కోట్ల పెట్టుబడులకు కు MOU లు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ః దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఇప్పటివరకూ ఎన్ని MOU లు materialize అవుతున్నాయి? Final Agreements ఎన్ని అవుతున్నాయి? Single Desk విధానంలో మనం తీసుకున్న కార్యక్రమాలకు ఏవిధమైన స్పందన వస్తుంది? కేంద్రం కూడా Incentives ఇస్తే, ఈ కార్యక్రమం ఇంకా ముందుకు వెళ్లేదానికి అవకాశం ఉందా? దానిమీద ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః పార్థసారథిగారు.

శ్రీ బి.కె. పార్థసారథి (పెనుకొండ)ః అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్ ఉన్న తరుణంలో, అన్ని ప్రాంతాలు కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. అదేవిధంగా గతంలో చూస్తే తెలంగాణ ప్రాంతంలో మాత్రమే పరిశ్రమలు ఉండేవి. ఈరోజు నవ్యాంధ్రప్రదేశ్‌లో కూడా పరిశ్రమలు రావలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ.. What is this? దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. సభను నడవనీయండీ.

శ్రీ బి.కె.పార్థసారథిః అధ్యక్షా, అందుకోసమే మన గౌరవ ముఖ్యమంత్రిగారు విదేశాలు తిరిగి, అదేవిధంగా పారిశ్రామిక వేత్తలను  కూడా ఇక్కడికి రప్పించి, విశాఖపట్నంలో MOUలు కుదుర్చుకోవడం మనందరికీ తెలుసు. ఇది ఒక చరిత్రాత్మకమైన ఘట్టంగా భావించవలసిన అవసరం ఉంది. దాదాపుగా 41 దేశాల పారిశ్రామికవేత్తలు కూడా రావడం దాదాపుగా రూ. 4లక్షల 72కోట్లు విలువైనటువంటి పరిశ్రమలు తీసుకువచ్చేదానికి MOUలు కుదుర్చుకోవడం చాలా హర్షించదగ్గ విషయం. అదేవిధంగా ఆర్థికలోటు ఉన్న ఈ రాష్ట్రంలో ఆర్థికవెసులుబాటు కల్పించాలి. అదేవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఆర్థికవనరుల అవసరం ఉంది కాబట్టి ఆ విధంగా గౌరవముఖ్యమంత్రిగారు అన్ని ప్రాంతాలను కూడా అత్యంత

వెనుకబడిన రాయలసీమ ప్రాంతమైతేనేమి అదేవిధంగా ఉత్తరాంధ్ర జిల్లాలైతేనేమి అన్ని ప్రాంతాలలో కూడా పరిశ్రమలు రావాలనేటటువంటి ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్తున్నారు.

మిస్టర్ స్పీకర్(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ః దయచేసి కూర్చోండి.. (జగన్మోహన్‌రెడ్డిగారి వైపు చూస్తూ) దయచేసి కూర్చోమనండి

శ్రీ బి.కె.పార్థసారథిః అధ్యక్షా, తద్వారా ఈరాష్ట్రం ముందుకుపోవడానికి, అదేవిధంగా ఉద్యోగవకాశాలు కూడా వచ్చేదానికి వీలు కలుగుతుంది కాబట్టి ముఖ్యంగా ఇటీవల విశాఖపట్నంలో జరిగినటువంటి సి.ఐ.ఐ. భాగస్వాముల సదస్సులో కుదుర్చుకున్న MOU వివరాలు ఏమిటి? అదేవిధంగా ఈ MOU వలన రాష్ట్రానికి ఎంతవరకూ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది? అదేవిధంగా దీనివలన రాష్ట్రంలోని ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే విధంగా ఏవిధంగా ఉంటాయో మంత్రిగారిని ఈ విధంగా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః అనితగారూ.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "అసెంబ్లీ రూల్స్‌ను *** వేసిన ప్రభుత్వం నశించాలి. సిగ్గో సిగ్గు" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు")

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట)ః ధన్యవాదాలు అధ్యక్షా. విశాఖపట్నంలో ఈమధ్య జరిగిన ఈ సీఐఐ భాగస్వామ్య సదస్సు విషయంలో మంత్రి గారికి క్వశ్చన్ వేయడం జరిగింది. ముఖ్యంగా ఒక రకంగా చెప్పాలంటే, రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏదైతే మ్యానిఫెస్టోలో పెట్టామో 'జాబు రావాలంటే బాబు రావాలి' అని ఏకైక నినాదంతో ఈరోజు శాసనసభలోమనందరం కూర్చోవడం జరిగింది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలనే ఉద్దేశంతోనే 24 గంటలలో ఇంచుమించు 20 గంటలు కష్టపడే ముఖ్యమంత్రి మాకు ఈరోజు ఉన్నారు. అటువంటి ముఖ్యమంత్రి గారి సహకారంతో, ఆ ముఖ్యమంత్రి చొరవతో ఇంచుమించుగా ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి, పెట్టుబడిదారులను ఆకర్షించడానికి, పెట్టుబడులను పెట్టడానికి వచ్చిన ప్రతిఒక్క పారిశ్రామికవేత్తకి విశాఖపట్నం జిల్లా వాసిగా మనందరి తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

*** Expunged as order by the Chair

ముఖ్యంగా రెండు రోజులు జరిగిన కార్యక్రమంలో మేము ఉన్నాం. ఇంచుమించుగా రూ.4,76,000కోట్లు MOUలు ఇవ్వడం జరిగింది. ఒక రకంగా చెప్పాలంటే ఈ MOUలు ఎంతవరకు జరిగినప్పటికీ ఇందులో Compulsory గా 50% వరకు implementation లో కూడా వస్తాయనే నమ్మకం మాకందరికీ ఉంది. దీనివల్ల కొన్ని లక్షల ఉద్యోగాలు రావడం జరుగుతుంది. ఆ కంపెనీలకి సంబంధించి Skill Development Centers కూడా పెట్టగలిగితే ఇంకొంచెం ఎక్కువగా యువతను ఆకర్షించడానికి గానీ, యువతకు ఉద్యోగాలు ఇవ్వడం గానీ జరుగుతుంది.

(వెల్ మరియు పోడియంలో నున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “We want Justice” అంటూ నినాదాలు చేయసాగారు)

ఈ విషయంలో దయచేసి మంత్రి గారు Skill Development Centers పై కూడా దృష్టి పెట్టాలని నా ఉద్దేశం. At the same time నా నియోజకవర్గంలో కూడా Deccan Fine Chemicals Limited అనే ఒక కెమికల్ ఫ్యాక్టరీని రూ.1,200 కోట్లతో అక్కడ పెట్టుబడి పెట్టి అభివృద్ధి చేయడానికి ప్రతి విషయంలో ముందున్నారు. అలాంటివి రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,76,000కోట్లతో MOUలు పూర్తి చేసుకున్నామంటే రాష్ట్ర చరిత్రలోనే ఇది మొట్టమొదటిసారి అధ్యక్షా. అది మన నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కింది.

(వెల్ మరియు పోడియంనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “గౌరవ న్యాయస్థానాన్ని గౌరవించని ప్రభుత్వం నశించాలి” అని చప్పట్లు కొడుతూ నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: Please go back to your seats, No, un-ruly behavior please. Control yourself (Addressing the opposition party Members). హద్దులు దాటొద్దండీ ప్లీజ్..

ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సభాపూర్వకంగా చెప్పేదేమంటే ప్రతిపక్ష సభ్యులు ఎప్పుడు చూసినా కూడా ఎద్దేవా చేయడం కాకుండా కనీసం జరిగిన ప్రగతిని హర్షించి ఇంకా కొన్ని మంచి సలహాలు ఇవ్వాలి కానీ ఇలా నిరసనలు తెలియజేస్తూంటే మాత్రం చూసే వారికి చాలా అధ్వాన్నంగా ఉంటుంది. దయచేసి ఈ విషయాన్ని మీ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలో నున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “We want Justice”, అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి ప్లీజ్. Please go back to your seats. Talari Aditya. . . . Sravan Kumar garu..

(ఈ సందర్భంలో గౌరవసభ్యులు శ్రీ తలారి అదిత్య సభలో లేనందున తదుపరి సభ్యులను పిలిచారు)

**ఉ.9.10 (2)**

(పోడియం ముందున్న వైసీపీ సభ్యులు ఓవక్క "ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి "... "ఉయ్ వాంట్ జస్టిస్ "...... "ఉయ్ వాంట్ జస్టిస్ " అంటూ గట్టిగా నినాదాలు కొనసాగిస్తూ మరోపక్క ఓ..... అంటూ వెటకారాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, మీ సభ్యులను కంట్రోల్‌లో పెట్టుకోండి.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ)ః ధన్యవాదాలు అధ్యక్షా ఈ రోజున గౌరవ మంత్రివర్యులు చాలా చక్కగా ఆన్సర్ చెప్పారు. అయితే అందులో ఇంకా కొన్ని వివరాలు సభ దృష్టికి రావలసిన అవసరముంది. అంతే కాదు అధ్యక్షా, ఇటీవల ఎక్కడైతే పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు జరిగిందో ఆ విశాఖపట్నం యొక్క పూర్వస్థితి అంటే అంటే విశాఖపట్నానికి హుద్‌హుద్ తుపాను వచ్చి జనజీవనం అస్తవ్యస్తమైన సందర్భంలో తిరిగి ఒక సంవత్సరంలోనే విశాఖపట్టణాన్ని ప్రపంచపటంలో మేటినగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు అక్కడ జరిపించటానికి ఈ ప్రభుత్వం ఎంత కృషి చేసిందో, ఆ కృషి ఫలితాలేమిటో అక్కడున్న ప్రజలు చూశారు. అంతేకాదు ఆ సదస్సుకు దేశవిదేశాల నుంచి అనేక మంది ప్రతినిధులు వచ్చారు. ఆ ప్రతినిధుల్లో దాదాపు 1100 మంది పారిశ్రామికవేత్తలు మరియు 41 దేశాల నుంచి 315 మంది విదేశీ ప్రతినిధులు మొత్తం 1450 మందితో ఈ భాగస్వామ్యసదస్సు జరిగిందని మనం పత్రికల్లో చూశాం. మరియు ప్రభుత్వం ద్వారా ఈ విషయాలను తెలుసుకోవటం జరిగింది.

(పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే "ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి "... "ఉయ్ వాంట్ జస్టిస్ "...... "ఉయ్ వాంట్ జస్టిస్ " అంటూ గట్టిగా నినాదాలు కొనసాగాయి.)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్... గోబ్యాక్ టు యువర్ సీట్స్....

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ః ఆ సదస్సులో ఆ ప్రతినిధులతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు ఈ పరిశ్రమలు రావటం ద్వారా 11 జిల్లాలలో దాదాపు పది లక్షల ఉద్యోగాల వరకు అంటే రమారమి ఒక్కొక్క జిల్లాకు లక్ష ఉద్యోగాల చొప్పున వస్తున్న సంగతి మనందరికీ తెలుసు. మనం కోరుకోకపోయినా రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర ప్రగతి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోనే కేంద్రీకృతమైందని మనందరికీ తెలుసు. అదేవిధంగా రాష్ట్రం విడిపోయిన తరువాత కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ జనాభా ఎక్కువుండీ వ్యవసాయం మీద ఆధారపడిన వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది.

(ఉయ్ వాంట్ జస్టిస్..... అంటూ పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే నినాదాలు కొనసాగాయి. )

మిస్టర్ స్పీకర్ః మీరేదైనా మాట్లాడాలనుకుంటే క్వశ్చనవర్ తరువాత మాట్లాడుదురు గాని దయచేసి కూర్చోండి...

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ః పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే తప్ప ఉద్యోగ, ఉపాధి కల్పన సాధ్యం కాదు. ఎక్కడైతే ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందో, ఎక్కడైతే పట్టణీకరణ జరుగుతుందో అక్కడ మాత్రమే ఉద్యోగ, ఉపాధి కల్పన సాధ్యమవుతుంది. మొట్టమొదట అందుకవసరమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఈ ప్రభుత్వం ముందుంది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు వారాలకు వారాలు ఎలక్ట్రిసిటీ హాలిడేలు ప్రకటించిన పరిస్థితి నుంచి నాణ్యమైన కరెంటును 24X7 చొప్పున అందించేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చినందున ఈ ఎమ్ఓయూలు కుదుర్చు కోవటం జరిగినందున అందుకనుగుణంగా జిల్లాలలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్న పరిస్థితుల్లో ఆ పరిశ్రమలన్నీ మన రాష్ట్రంలో రావాలి. రాష్ట్రం విడిపోయిన తరువాత మన రాష్ట్రంలో పెద్దయెత్తున పది లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలను తీసుకుంటున్నామని గౌరవ మంత్రి గారు తెలియజేశారు. కావున ఆ వివరాలను సభముందుంచాలని నేను ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులను మీ ద్వారా కోరుతున్నాను.

(పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే ఓ...... అంటూ వెటకారాలు.....)

సదరు ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం చేసిన కృషిని మన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత తెలుసుకొని ఆ ఉద్యోగాలను అందుకునేందుకు అనువైన వాతావరణం ఇక్కడ ఏర్పాడాల్సిన అవసరముంది. ఎందుకంటే ఆ ఉద్యోగాలను పొందాలంటే అందుకనుగుణమైన నైపుణ్యం కూడా కావలసివుంటుంది. మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు అప్పట్లో ఐటీని తీసుకొచ్చారు. అప్పట్లో ఐటీ అన్నది అటు చెన్నైలోనూ, ఇటు బెంగళూరులోనూ బాగా వృద్ధిలో ఉన్న పరిస్థితుల్లో అప్పటి మన ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో ఐటీ రంగం చెన్నై, బెంగళూరుల కంటే ఎక్కువగా అభివృద్ధి చెందేవిధంగా చర్యలు తీసుకోవటం జరిగింది. ఆ ప్రగతి అదేరకంగా కొనసాగివుంటే మన రాష్ట్రంలో లక్షలాది ఐటీ ఉద్యోగాలను కల్పించే పరిస్థితి ఉండేది. అయితే దురదృష్టవశాత్తూ ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు చంద్రబాబు నాయుడు గారు చూపించిన చొరవ కాని దూరదృష్టి కాని చూపించకపోవడం వల్ల అటు చెన్నై, బెంగళూరులతో పాటు తిరువనంతపురం తదితర నగరాలు ఐటీరంగంలో విపరీతమైన అభివృద్ధిని సాధించటం జరిగింది. ఈ ముఖ్యమంత్రి గారు ప్రస్తుతం చూపిస్తున్న చొరవ వల్ల దానిని మన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత అందిపుచ్చుకోటానికి వీలుగా ప్రభుత్వం వారికి అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? ఉంటే ఏయే రంగాలకు సంబంధించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఇప్పుడొస్తున్న పరిశ్రమలకు సంబంధించి పది జిల్లాల్లో ఎక్కడెక్కడ పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారన్న అంశాల మీద స్పష్టత ఇవ్వాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాం. ధన్యవాదాలు అధ్యక్షా.

(ఉయ్ వాంట్ జస్టిస్..... అంటూ పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే నినాదాలు కొనసాగాయి. )

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి కూర్చోండి... మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ ....

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి) ః అధ్యక్షా, చాలామంది సభ్యులు ఈ మధ్య వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక సమిట్ విశేషాల గురించి అడిగారు. అవన్నీ రిటన్‌గా కూడా సరఫరా చేయడంజరిగింది.

(ఉయ్ వాంట్ జస్టిస్..... అంటూ పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే నినాదాలు కొనసాగాయి. )

అధ్యక్షా, ఆ సమిట్‌లో మొత్తం 328 ఎమ్ఓయూస్ అయ్యాయి. అందులో రూ.4,67,578కోట్లకు తగ్గట్టుగా ఎమ్ఓయూలు కుదుర్చుకోవటం జరిగింది. అందులో

ఇండస్ట్రీ 115, ఎనర్జీ 24, ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 8, హౌసింగ్ 4, సిఆర్‌డిఎ 4, మైనింగ్ 25, ఫుడ్ ప్రాసెసింగ్ 65, టూరిజం 26, ఐటీ 30, రిటైల్ 4, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 1, యానిమల్ హస్బెండ్రీ 6, స్కిల్ డెవలప్‌మెంట్ 16 చొప్పున మొత్తం 328 ఎమ్ఓయూస్ అయ్యాయి.

(ఉయ్ వాంట్ జస్టిస్..... అంటూ పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే నినాదాలు కొనసాగాయి. )

మిస్టర్ స్పీకర్: ప్లీజ్... గోబ్యాక్ టు యువర్ సీట్స్.....

శ్రీ యనమల రామకృష్ణుడు: వీటన్నింటినీ ఇంప్లిమెంటేషన్‌లోకి తీసుకురావాలని గవర్నమెంట్ పరంగా సీరియస్‌గా ట్రై చేస్తున్నాం. దీనివల్ల కొన్ని లక్షల ఉద్యోగాలు రావటానికి అవకాశముంది. అందుచేత ఇంచుమించు అన్ని ఎమ్ఓయూస్ మెటీరియలైజ్ అయ్యేవిధంగా ఈ ప్రభుత్వం అన్నివిధాలుగా పనిచేస్తుందని గౌరవ సభ్యులకు ఈ సభ ద్వారా నేను మనవిచేస్తున్నాను. ఇందులో పెద్ద కంపెనీలు కూడా వస్తున్నాయి.

(ఉయ్ వాంట్ జస్టిస్.... అంటూ పోడియం ముందున్న వైసీపీ సభ్యులచే నినాదాలు కొనసాగాయి. )

మిస్టర్ స్పీకర్: డోన్ట్ డిస్టర్బ్ ది హౌస్.... ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్....

శ్రీ యనమల రామకృష్ణుడు: వాటిలో ఎస్సెల్ గ్రూప్, రిలయన్స్ గ్రూప్, ఏడీఏగ్రూప్ ఫాక్స్‌వాన్, భారత్ ఫోర్జ్, అశోక్‌లేలాండ్, దివీస్ ల్యాబ్, అరబిందో ఫామ్ ఇవన్నీ ఇండస్ట్రీస్‌కు సంబంధించినవి. అదేవిధంగా ఎనర్జీకి సంబంధించి సుజలాన్ ఎనర్జీ, శాని గ్రూప్, గమేశా విండ్ టర్బైన్స్ ఎట్సెట్రా, రిటైల్‌కు సంబంధించి వాల్ మార్ట్, ఫ్యూచర్ గ్రూప్, అరవింద్ రిటైల్, స్పెన్సర్స్‌రిటైల్ గ్రూప్ ఎట్సెట్రా, ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి నేషనల్ హైవే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, డ్రెడ్జింగ్ కార్పోరేషన్, కంటైనర్ కార్పోరేషన్ ఇవన్నీ కూడా రావటానికి అవకాశముంది. మైనింగ్‌కు సంబంధించి ఎన్ఎస్సెల్ మైనింగ్ రిసోర్సెస్, సాంఘి సిమెంట్స్ లిమిటెడ్, ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి లిండే గ్రూప్, జైన్, ఆల్ట్రా, మెగాఫుడ్‌పార్క్, ఐటీకి సంబంధించి దలాస్ టెక్నాలజీస్, స్పైస్ మొబైల్స్ ఎట్సెట్రా, హౌసింగ్‌కు సంబంధించి కన్‌స్ట్రక్షన్ కంపెనీస్ ఫ్రమ్ చైనా, సిఆర్‌డిఎకు సంబంధించి హడ్కో, ఆంధ్రబ్యాంక్ ఎట్సెట్రా ఇవన్నీ రావటానికి అవకాశముంది. రావాలనే ప్రయత్నాన్ని సీరియస్‌గా చేస్తున్నాం. దీనికి

ప్రొసీజర్స్ కూడా సింప్లిఫై చేస్తున్నాం. సింగల్ డెస్క్ విధానాన్ని ప్రవేశపెట్టాం. మొదట్లో 21 రోజుల్లో పూర్తి చేయాలనుకున్నాం. ఇప్పుడు 15 రోజుల్లోనే పూర్తి చేయాలనుకుంటున్నాం.

**ఉ.9.20 (3)**

ఇమ్మిడియట్‌గా 15 రోజులలోనే క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేం చాలా సీరియస్‌గా ఎఫర్ట్స్ చేస్తున్నాం.

("వియ్ వాంట్ జస్టిస్" అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

గౌరవసభ్యులకు చెబుతున్నాను. ఈ పరిశ్రమలు వచ్చినట్లయితే ప్రైవేట్ రంగంలో చాలా మంది ఉపాధి దొరకడానికి అవకాశం ఉంటుంది. పరిశ్రమలు రామడానికే ప్రభుత్వ ప్రయత్నమని గౌరవసభ్యులకు చెబుతున్నాను. పరిశ్రమలు వస్తే ఉపాధి దొరుకుతుంది.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ.

("ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు, కేంద్ర వాణిజ్యశాఖ సహాయ మంత్రి నిర్మలా సీతారామన్‌గారి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన ఇండిస్ట్రియల్ సమ్మిట్ నిర్వహించి ఒకపక్క ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి గురించి చూస్తుంటే.......

( ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

మరొకపక్కన ప్రతిపక్షం ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిని కుంటుపరచాలని, అభివృద్ధిని ఆపాలనే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. నిజంగా కనీసం ఒక సభ్యుడు మాట్లాడుతున్నపుడు నిశ్శబ్దం పాటించి సభ్యుడు మాట్లాడడం పూర్తయిన తరవాత వారు నినాదాలు చేయవచ్చు. అటువంటి సభ్యత సభ్యులకు ఉండాలి. అలా కాకుండా ఇప్పటివరకు మీ ముందు ఉండి ఇపుడు సభ్యులు నా వద్దకు నా నోరు నొక్కే ప్రయత్నం చేయడం చాలా దారుణం. ఈ విషయాన్ని మీరు తప్పనిసరిగా ప్రివిలెజ్ కమిటీ ముందు పెట్టవలసిన అవసరముంది.

(నిరంతర అంతరాయం)

ఎందుకంటే ఇప్పటివరకు మీ ముందున్న కొంతమంది సభ్యులు వెనక్కి వచ్చి ఇటువంటి ప్రయత్నం చేయడం దురదృష్టకరం. ఇలా చేయడాన్ని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ చూస్తున్నారు. ప్రతిపక్షం ఏ విధంగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు నిరోధం కలిగిస్తుందో అందరూ చూస్తున్నారు. అధ్యక్షా, మీరు అనుమతిస్తే నేను కొంచెం వెనుక సీటుకు వెళ్లి మాట్లాడతాను.

(శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు వెనక్కు వెళ్లి మరో సీటు వద్ద నిలబడి మాట్లాడసాగారు.)

అధ్యక్షా, నేను మరోసీటుకు వెళ్లి మాట్లాడడానికి అనుమతించినందుకు మీకు ధ్యన్యవాదాలు. అలా సీటు మారి మాట్లాడవలసిన పరిస్థితులు మన ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో కలిగింది అంటే ఇక్కడ అటువంటి దౌర్భాగ్యకరమైన ప్రతిపక్షం ఉండడంవలన జరిగింది. అది మనకు సిగ్గుచేటు. ఒక సభ్యుడు మాట్లాడుతున్నపుడు నిరసన తెలపవచ్చు కానీ .....

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు)

సభ్యుడు మాట్లాడే విషయం ఎవరికీ వినపడకుండా చేయడం దౌర్భాగ్యకరం. ఇటువంటి పరిస్థితులను ఎంతమాత్రం సహించడానికి వీలులేదు.

( ప్రతిపక్ష సభ్యులచేనిరంతర అంతరాయం)

అధ్యక్షా, ఒక పక్కచూస్తే 2016 జనవరి 10 నుంచి 12వరకు విశాఖపట్నంలో ఇన్‌వెస్టర్స్ సమ్మిట్ చాలా అద్భుతంగా జరిగింది. ప్రపంచలోని చాలా దేశాల నుంచి ఆ సమ్మిట్‌లో పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆ దేశాల పేర్లు చెబితే వారందరూ ఉలిక్కిపడతారు. అమెరికా, ఇంగ్లాండ్, సింగపూర్, మలేసియా, మెక్సికో, కెనడా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, చైనా, ఖతార్, సౌదీ అరేబియా, బహ్రైన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి పారిశ్రామికవేత్తలు వచ్చారు.

MR.SPEAKER: Don't obstruct the House.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఆయా దేశాలలోని సీఈఓలు, హెడ్స్ ఆఫ్ ది స్టేట్స్ కూడా వచ్చారు. అటువంటి వారు వచ్చినపుడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతిపక్ష సభ్యులు, నేతలు ప్రవర్తించే తీరు చూస్తే వారి నియోజకవర్గాలలో అభివృద్ధి చేయడం గురించి ఎటువంటి ప్రయత్నం జరగకుండా వెనక్కి వెళ్లే పరిస్థితి వస్తుంది.

(నినాదాల కొనసాగింపు)

అందుకని నేను మీద్వారా కోరేదేమంటే, నేను సహచర సభ్యుడిని, భారతీయ జనతా పార్టీ సభా నాయకుడిని. ఈ శాసనసభలో ముందుగా మాట్లాడే హక్కు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి, రెండో ప్రాధాన్యం ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారికి, మూడవ ప్రాధాన్యం శాసనసభాపక్ష నాయకుడిగా నాకు వస్తుంది. కనీసం శాసనసభాపక్ష నాయకుడు మాట్లాడుతున్నప్పుడు వారికి ఇవ్వాల్సిన గౌరవం కూడా ఇవ్వకుండా ఇటువంటి పనులు చేస్తున్నారు. అలాంటి సభ్యుల పక్కన నేను కూర్చోవడం కూడా నాకు మంచిది కాదు. కనీసం శాసనసభాపక్ష నాయకుడికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వండని కోరుతున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నది వింటుంటే అటువంటి ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నట్లుగా అర్థమవుతుంది. ఇతర విషయాలమీద ఎపుడు కావాలంటే అపుడు అరుచుకోవచ్చు. Industrial Summit is a platform to showcase investment promotion policies and programmes in Andhra Pradesh అదొక ముఖ్య కారణం. రెండో కారణమేమంటే, building new partnerships and exploring National and International investments through high level networking and structured back to back meetings.

(Interruptions continued)

Thirdly, this is a unique platform providing a great opportunity to interact with the policy matters, investors and industrial leaders and associations. ఇటువంటి మంచి కార్యక్రమం మీద ఈరోజు ప్రశ్న వస్తే దీనికి అంతరాయం కలిగిస్తూ ఇలా చేయడం చాలా దౌర్భాగ్యం, దుర్మార్గం. ప్రశ్నోత్తరాలు పూర్తయిపోయిన తరవాత వారేమైనా చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ప్రశ్నోత్తరాలలో ఇలా అభివృద్ధి నిరోధకమైన పనులు చేస్తుంటే...........

(నిరంతర అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు, సహచర సభ్యులు చూస్తూ ఉండిపోయే పరిస్థితి వచ్చింది. ఇది చాలా దుర్మార్గమైన పని కాబట్టి దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఒకసారి చూస్తే ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 330 పైచిలుకు ఎంఓయూలు అయ్యాయి, రూ.4,78,000కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తద్వారా పది లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి.

(వైకాపా సభ్యులు తమ సీట్లకు వెళ్లారు)

అధ్యక్షా, చాలా సంతోషం, ప్రతిపక్ష సభ్యులు తిరిగి తమ సీట్లకు వెళ్లి కూర్చోవడం ఆనందదాయకం. నేను స్వాగతిస్తున్నాను. ఇటువంటి మంచిపనులు చేస్తే మేం హర్షధ్వానాలు తెలియజేస్తాం. గౌరవ సభ్యులకై ఇప్పటికైనా జ్ఞానోదయం అయినందుకు చాలా సంతోషం. మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, ప్రస్తుతం సహకరిస్తున్నందుకు ప్రతిపక్షసభ్యులందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇంకొక విషయం చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఫైనల్‌గా చెప్పిందేమంటే ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో thanking the global and domestic investors and the union Government for their confidence in Andhra Pradesh, the Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu garu, said that the State Government would strive its best to ground most of the promised investments at the earliest. Insisting on the need to maintain balance between the development and welfare. He promised to focus on growth.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ సీట్ల నుంచి లేని అంతరాయం కలిగించసాగారు)

ప్రతిపక్ష నేతలు చేస్తున్న పనులనుబట్టి ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరరం లేదు. ఈ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు చాలా మంది కేంద్ర మంత్రులు ఇక్కడకు వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌గారు, వెంకయ్య నాయుడు గారు, అనంతకుమార్ గారు, అరుణ్ జైట్లీ గారిలాంటి

పెద్ద నాయకులు వచ్చి వారి పూర్తి సహాయసహకారాలు భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్రానికి ఇస్తామని హామీ కూడా ఇచ్చారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి వెల్‌లోకి వచ్చి నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు)

ఆంధ్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తామని కూడా ప్రామిస్ చేశారు. మీద్వారా మరొకసారి అందరికీ కాన్ఫిడెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారికి అటువంటి సమ్మిట్ నిర్వహించినందుకు మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(నిరంతర అంతరాయం)

MR.SPEAKER: Don't come here please. మైక్ ఇవ్వడం, ఇవ్వకపోవడం అన్నది కాదు. దయచేసి మీరు కూర్చోండి.

(నిరంతర అంతరాయం)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), చెవిరెడ్డి భాస్కరరెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, వై.సాయిప్రసాద్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జి.శ్రీకాంత్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ఆర్.ప్రతాప్‌కుమార్ రెడ్డి గౌరవ సభాపతి పోడియంపైకి వెళ్లి అధ్యక్షస్థానానికి రెండు వైపులా నిలబడి అంతరాయం కలిగించసాగారు)

**9.30 am (4)**

(పోడియం పైకి ఎక్కి గౌరవ సభాపతి స్థానానికి ఇరువైపుల నిలుచున్న కొంత మంది వైకాపా సభ్యులు మరియు పోడియం ముందు నిలబడి ఉన్న మరి కొంత మంది వైకాపా సభ్యులు చేతులు జోడిస్తూ "వుయ్ వాంట్ జస్టిస్" అని నినాదాలు చేయసాగారు)

ఇది పద్ధతి కాదు. దయచేసి వెళ్లి కూర్చోండి. This is not the way. Please go back to your seats. No.

(వైకాపా సభ్యుల నినాదాలు కొనసాగింపు – సభకు తీవ్ర అంతరాయం)

బుచ్చయ్య చౌదరి గారూ.....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, రాష్ట్ర ప్రగతికి సంబంధించిన ఈ ప్రశ్న మీద చర్చ జరిగితే వెనుకబడ్డ ప్రాంతానికి న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

('వుయ్ వాంట్ జస్టిస్' అని వైకాపా సభ్యులచే నినాదాల కొనసాగింపు)

ఇదేంటి అధ్యక్షా? ఇది *** పద్ధతి (వైసీపీ సభ్యుల నుద్దేశించి). *** జగన్మోహన్ రెడ్డి.......

(అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for 10 minutes.

(Then the House adjourned at 9.31 am for 10 minutes)

**9.40 AM (5)**

(The House re-assembled at 10.12 a.m. with the Hon'ble Speaker in the Chair.)

(సభ ప్రారంభమైన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి తమ నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ నెంబర్ 2430 డెప్యూటి చీఫ్ మినిష్టర్ గారూ..

ప్రశ్న నెం.2430 శ్రీ రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన హోం మరియు విపత్తు నిర్వహణ శాఖా ఉపముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాయలసీమలో 2015 నవంబరులో భారీ వర్షాల కారణంగా వరి, పెసర, మినప

*** Expunged as ordered by the Chair

మొదలైన పంటలు అధికంగా దెబ్బతిన్నాయన్న విషయం వాస్తవమేనా?

ఆ) పంటలను కోల్పోయిన ఆయా రైతులకు ఇప్పటివరకు చెల్లించిన నష్టపరిహారం, ఇంకా చెల్లించవలసి ఉన్న నష్టపరిహార మొత్తం ఎంత?

ఇ) వారికి పూర్తి నష్టపరిహారాన్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు?

గౌరవనీయులైన హోం మరియు విపత్తు నిర్వహణ శాఖా ఉపముఖ్యమంత్రి (శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప) :

అ) అవునండీ.

ఆ) కేంద్ర ప్రభుత్వం రూ.280.12 కోట్ల మొత్తాన్ని సహాయంగా సూచించింది. అయితే, ఇంకా విడుదల చేయలేదు. అందువల్ల మొత్తాన్ని రైతులకు ఇంకా చెల్లించవలసి ఉంది.

ఇ) కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం అందిన తర్వాత ప్రభుత్వం మొత్తాన్ని విడుదల చేస్తుంది.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైకు లేకుండా): సార్ మైక్ ఇవ్వండి సార్.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (మైకు లేకుండా) : ప్రొటెస్ట్ చేసే దానికి మైక్ ఇవ్వండి సార్.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాలను విడచి గౌరవ సభాపతి పోడియం దగ్గరకు కొందరు, వెల్‌లో మరికొందరు నిలబడి తమ నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : శ్రీ రాచమల్లు శివ ప్రసాదరెడ్డి గారూ,
శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (మైకు లేకుండా) : ప్రొటెస్ట్ చేసే దానికి మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.2107 మినిస్టర్ ఫర్ లేబర్..

(అంతరాయం)

మనం బిఏసిలో క్వశ్చన్  అవర్, జీరో అవర్, ఆ రకంగా ఒక ఎజెండాను మనం ఫిక్స్ చేసుకున్నాం. ఆ ఎజండా ప్రకారం పోవాల్సిందే. And moreover మీరు నిరసన చెప్పాలన్నా ప్రొటెస్ట్ చెప్పాలన్నా you cannot speak on an issue which is already posted. పోస్ట్ చేసిన దాని మీద మీరేమి మాట్లాడతారండీ?

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) : విషయం చెప్పాలి కదా సార్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి వినండి సోమవారం నాడు ఎజెండాలో మీరు కోరినట్లు  ఆ ఐటెమ్‌ని పెట్టాం. దానిని సోమవారం దాక ఉండలేము ఇప్పుడే మాట్లాడతామంటే  ఏమి చెబుతాం?

(అంతరాయం)

It is not correct. Follow the Rules and Conventions of the House. మీరు ఒప్పుకున్న పద్ధతుల్లోనే వెళదాం.

(At that juncture, Members, YSRCP raised slogans 'We want Justice')

బిఏసిలో మీరు చెప్పుకున్న ఎజెండా పద్ధతిలోనే వెళదాం. అంతేగాని మేము మళ్లా మార్చుకుంటాం, మా ఇష్ట ప్రకారం హౌసు నడవాలంటే కష్టం.

ప్రశ్న నెం. 2107 (83)

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ప్రతి విద్యుత్ ప్రాజెక్టు విషయంలో స్థాపిత సామర్థ్యం మరియు నిర్ణయించిన విద్యుత్ ఉత్పాదన లక్ష్యాలు, తదుపరి మూడు సంవత్సరాలలో వాటి ద్వారా విద్యుత్ ఉత్పాదన కోసం నిర్ణయించిన లక్ష్యాలతో సహా గత మూడు సంవత్సరాలు మరియు ప్రస్తుత సంవత్సరంలో వాటిలో ప్రతి ప్లాంటు నుండి ఉత్పత్తి చేసిన వాస్తవ విద్యుత్ పరిమాణంతోపాటు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్ల జిల్లావారీ వివరాలేమిటి ;

బి) ఈ ప్లాంట్లు, ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి చేసిన విద్యుత్తు వాటి స్థాపిత సామర్థ్యంలో గరిష్టమైనదిగా ఉందా ; అయితే, ఆ వివరాలేమిటి ;

సి) ప్రస్తుతమున్న విద్యుత్ ప్రాజెక్టులు, ప్లాంటులను సమీక్షించడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తూ, విద్యుత్ ఉత్పాదనను పెంచి, నిర్ణయించిన లక్ష్యాలను సాధించడానికి రాష్ట్రంలో మరికొన్ని విద్యుత్ ప్రాజెక్టులు, ప్లాంటులను ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నదా ; అయితే, నిధుల సమీకరణ వనరుతో సహా అందుకు అవసరమైన నిధులతోపాటుగా ఆ వివరాలేమిటి ;

డి) ప్రస్తుతమున్న విద్యుత్ ప్రాజెక్టులు, ప్లాంటుల విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి మరియు స్థాపిత విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం అభిలషణీయ వినియోగానికి తీసుకోదలచిన చర్యలేమిటి ;

MINISTER FOR LABOUR & EMPLOYMENT (SRI K. ATCHENNAIDU):

సమాధానం

ఎ) అనుబంధం - I లో చూపడమయింది.

బి) అవునండీ, థర్మల్ విద్యుత్ స్టేషన్ల నిర్వహణ అనుబంధం - IIలో చూపినట్లుగా ఉంది. హైడల్ విద్యుత్ స్టేషన్లను స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఎల్‌డిసి) సూచనల ప్రకారం నిర్వహించడమవుతున్నది.

సి) అవునండీ.

సామర్థ్యం పెంపు కార్యక్రమంలో భాగంగా ఎపి జెన్‌కో వివిధ థర్మల్ / హైడల్ / సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టింది. అవి వివిధ దశలలో ఉన్నాయి. వివరాలు అనుబంధం-III లో చూపినట్లుగా ఉన్నాయి.

ఈ సామర్థ్యం పెంపుకు అవసరమైన నిధులను పిఎఫ్‌సి, ఆర్ఇసి మరియు ఇతర ఆర్థిక సంస్థల నుండి భరించడమవుతున్నది.

డి) థర్మల్ విద్యుత్ కేంద్రాలలో తగినన్ని బొగ్గు నిల్వలను ఉంచడం మరియు థర్మల్ / హైడల్ కేంద్రాల మరమ్మతు పనులను చేయడం ద్వారా విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి ఎపి జెన్‌కో అన్ని చర్యలు తీసుకుంటున్నది.

# అనుబంధం - I

| ఏపి జెన్ కో – లక్ష్యం వర్సెస్ ఉత్పాదన | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స్టేషన్ | యూనిట్ / దశ | సామర్థ్యం | 2012-13 | | 2013-14 | | 2014-15 | | 2015-16* | | 2016-17 | 17-18 | 18-19 |
| | | మెగా వాట్లు | లక్ష్యం | ఉత్పాదన | లక్ష్యం | ఉత్పాదన | లక్ష్యం | ఉత్పాదన | లక్ష్యం | ఉత్పాదన | లక్ష్యం | లక్ష్యం | లక్ష్యం |
| థర్మల్ | | | | | | | | | | | | | |
| డా. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్. కృష్ణా జిల్లా | | 1760.0 | 13251.4 | 13410.5 | | 12833.4 | 13236.2 | 12704.85 | 13169.56 | 9874.47 | 14203 | లక్ష్యాలను ఇంకా ఖరారు చేయలేదు | లక్ష్యాలను ఇంకా ఖరారు చేయలేదు |
| రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు. కడప జిల్లా | | 1050.0 | 7863.3 | 7692.6 | 7155.8 | 7056.7 | 7799.8 | 7163.53 | 7869.78 | 5999.48 | 7937 | | |
| మొత్తం థర్మల్ | | 2810.0 | 21114.7 | 21103.1 | 19150.6 | 19890.1 | 21036.0 | 19868.38 | 21039.34 | 15873.95 | 22140 | | |
| హైడ్రో | | | | | | | | | | | | | |
| మచ్ కుండ్ (ఏపి), (అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు) | | 84.0 | 349.9 | 286.7 | 341.4 | 310.7 | 342.9 | 291.85 | 338.85 | 241.74 | 337.12 | | |
| తుంగభద్ర (ఏపి) (అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు) | | 57.6 | 145.3 | 114.8 | 144.8 | 153.1 | 144.6 | 149.58 | 142.84 | 97.58 | 145.44 | | |
| ఎగువ సీలేరు హెచ్ఇపి, విశాఖపట్నం జిల్లా | | 240.0 | 448.1 | 401.1 | 448.4 | 458.2 | 445.9 | 521.45 | 446.49 | 384.06 | 449.88 | | |
| డొంకరాయి. హెచ్ఇపి. తూర్పు గోదావరి జిల్లా | | 25.0 | 100.1 | 48.7 | 98.2 | 116.2 | 97.5 | 137.42 | 97.51 | 103.44 | 99.30 | | |
| దిగువ సీలేరు హెచ్ఇపి, తూర్పు గోదావరి జిల్లా | | 460.0 | 1097.7 | 1121.6 | 1094.8 | 1268.5 | 1096.4 | 1293.91 | 1104.65 | 997.14 | 1114.75 | | |
| శ్రీశైలం కుడి బిపిహెచ్, కర్నూలు జిల్లా | | 770.0 | 1443.4 | 514.1 | 1373.4 | 1477.6 | 1135.4 | 1153.03 | 1233.91 | 146.83 | 1055.81 | | |
| ఎన్ఎస్ కుడి కాలువ పిహెచ్, గుంటూరు జిల్లా | | 90.0 | 160.8 | 0.2 | 151.7 | 211.6 | 149.7 | 187.07 | 150.02 | 0.00 | 148.24 | | |
| పెన్నా అహోబిలం, అనంతపురము జిల్లా | | 20.0 | 7.2 | 2.5 | 7.0 | 5.2 | 6.9 | 13.04 | 5.53 | 7.12 | 6.04 | | |
| చెట్టిపేట మినీ హైడ్రో, పశ్చిమ గోదావరి జిల్లా | | 1.0 | 1.5 | 1.7 | 1.5 | 2.7 | 1.5 | 2.90 | 2.65 | 1.65 | 2.65 | | |
| మొత్తం హైడ్రో | | 1747.6 | 3754.0 | 2491.3 | 3661.1 | 4003.7 | 3421.0 | 3750.26 | 3522.45 | 1979.55 | 3359.23 | | |
| విండ్ | | 2.0 | 0.0 | | 0.0 | | 0.0 | | 0.00 | | | | |
| మొత్తం ఏపి జెన్ కో | | 4559.6 | 24868.7 | 23594.4 | 22811.7 | 23893.8 | 24457.0 | 23618.63 | 24561.79 | 17853.50 | 25499.23 | | |
| ఏపిపిడిసిఎల్ శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్.డి.ఎస్.టి.పి.ఎస్) | | 1600.0 | --- | --- | --- | --- | --- | 1643.891 | --- | 3746.035 | 11913.60 | | |
| *ఏప్రిల్. 15 నుండి జనవరి. 16 వరకు | | | | | | | | | | | | | |

అనుబంధం -II

| ఏపి జెన్ కో - సంవత్సరం వారీ పిఎల్ఎఫ్ | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స్టేషన్ | | సామర్థ్యం | 2012-13 | 2013-14 | 2014-15 | 2015-16 |
| | | మెగా వాట్లు | పిఎల్ఎఫ్ | పిఎల్ఎఫ్ | పిఎల్ఎఫ్ | పిఎల్ఎఫ్ |
| థర్మల్ | | | | | | |
| డా. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్, కృష్ణా జిల్లా | | | 87.0 | 83.2 | 82.40 | 76.40 |
| రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు, కడప జిల్లా | | | 83.6 | 76.7 | 77.88 | 77.80 |
| మొత్తం థర్మల్ | | | 85.7 | 80.8 | 80.71 | 76.92 |

**అనుబంధం -III**

| నిర్మాణంలో ఉన్నవి : | | | సామర్ధ్యం చేర్పు | ప్రారంభించడానికి సంభావ్యమగు కాలం |
|---|---|---|---|---|
| 1 | రాయలసీమ టిపిపి స్టేజ్ - IV | 1x600 ఎండబ్ల్యు | 600 ఎండబ్ల్యు | డిసెంబరు - 2016 |
| 2 | నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ పిహెచ్ | 2x25 ఎండబ్ల్యు | 50 ఎండబ్ల్యు | జూన్ - 2016 |
| అభివృద్ధిలో ఉన్నవి : | | | | |
| 3 | డా. ఎన్.టి.టి.పి.ఎస్ స్టేజ్ – V (విస్తరణ) | 1x800 ఎండబ్ల్యు | 800 ఎండబ్ల్యు | 2019-20 |
| 4 | కృష్ణపట్నం టిపిపి స్టేజ్ –II (విస్తరణ) | 1x800 ఎండబ్ల్యు | 800 ఎండబ్ల్యు | 2019-20 |
| 5 | వాడరేవు అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టు స్టేజ్ - I&II | 2x800 ఎండబ్ల్యు + 3x800 ఎండబ్ల్యు | 4000 ఎండబ్ల్యు | 2020-21 |
| 6 | పోలవరం హెచ్ఇపి | 12x80 ఎండబ్ల్యు | 960 ఎండబ్ల్యు | 2021-22 |
| | | మొత్తం | 7210 ఎండబ్ల్యు | |
| పరిశోధనలో ఉన్నవి : | | | | |
| 7 | శ్రీకాకుళం టిపిఎస్ | 4x1000 ఎండబ్ల్యు | 4000 ఎండబ్ల్యు | 2021-22 |
| సోలార్ ప్రాజెక్టులు : | | | | |
| 8 | తాడిపత్రి వద్ద సోలార్ ప్రాజెక్టు | 500 ఎండబ్ల్యు | 500 ఎండబ్ల్యు | 2016-17 |
| 9 | పోలవరం కుడి కాలువపై సోలార్ పివి పవర్ ప్లాంట్ | 5.426 ఎండబ్ల్యు | 5.426 ఎండబ్ల్యు | 2016-17 |
| | | | | |

(అంతరాయం కొనసాగింది)

దయచేసి వినండి మీరు చెప్పిన పద్దతి ప్రకారమే, మీరు ఒప్పుకున్న పద్ధతి ప్రకారమే నేను వెళుతున్నాను. అది కాకుండా నా ఇష్టం మళ్లా మార్చాలంటే కుదరదు.

(ఈ దశలో కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గర మరి కొందరు వెల్‌లో నిలబడి " ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి " అంటూ నినాదాలను చేయసాగారు)

(ఈ దశలో కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గర మరి కొందరు వెల్‌లో నిలబడి " ప్రజాస్వామ్యాన్ని.. కాపాడాలి " మరియు " గౌరవ హైకోర్టు ఉత్తర్వులను వెంటనే.. అమలు చేయాలి" అంటూ నినాదాలను చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : మోదుగుల వేణుగోపాలరెడ్డి గారూ,

(At that juncture, Members, YSRCP raised slogans ‘We want Justice’)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.2274 మినిస్టర్ ఫర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్.

ప్రశ్న నెం.2274 (84) శ్రీ మహమ్మద్ ముస్తఫా షేక్, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు పురపాలక సంస్థకు చెందిన స్థలాలు, ట్యాంకులు అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమైందా?

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇ) అందుకు బాధ్యులైన వ్యక్తులను ప్రభుత్వం గుర్తించిందా? ఆ వివరాలేమిటి?

**పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి.నారాయణ) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(At that juncture, Members, YSRCP raised slogans ‘We want Justice’)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ దయచేసి కూర్చోండి. Please go back to your seats.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు " అసెంబ్లీ రూల్స్‌ని *** ప్రభుత్వం.. నశించాలి" అంటూ నినాదాలను చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మహమ్మద్ ముస్తఫా గారూ.. ( ఆ సందర్భంగా సభ్యులు స్పందించలేదు.)

(అంతరాయం)

క్వశ్చన్ నెం.2252 మినిష్టర్ ఫర్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్.

ప్రశ్న నెం.2252(85)శ్రీ వేటుకూరి వెంకట శివరామ రాజు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, యువత మరియు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మరియు నవీకరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఉండి నియోజకవర్గంలో నైపుణాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

*** Expunged as order by the Chair

**కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీలు, యువత మరియు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మరియు నవీకరణ శాఖ మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు) ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ః శ్రీ వేటుకూరి వెంకట శివరామ రాజు గారూ,

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు " నశించాలి, నశించాలి.. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి " అంటూ నినాదాలను చేయసాగారు)

శ్రీ వేటుకూరి వెంకట శివరామ రాజు (ఉండి) ః అధ్యక్షా, మా ఉండి నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయమని గౌరవ మంత్రిగారిని కోరడం గురించి సార్. మా ఉండి నియోజకవర్గంలో ఆక్వా పరిశ్రమ ఎక్కువగా ఉంది. అక్కడ మాకు కృషి విజ్ఞాన కేంద్రం కూడా ఉంది సౌకర్యాలు, సిబ్బంది కూడా ఉన్నారు. అక్కడ ఒక స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే ఆక్వాకు టెక్నికల్‌గా సపోర్ట్ ఉంటుంది. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉంటాయి. దానితోబాటు, ఐటి కళాశాలల్లో, ఇంజనీరింగ్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో ప్రాక్టికల్స్ బాగా తక్కువగా ఉంటున్నాయి. ఆ ప్రాక్టికల్స్‌ని కూడా బాగా స్ట్రెంతెన్ చేసి దాంతోబాటు అక్కడ ఒక స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రోత్సహించినట్లయితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అదేవిధంగా అన్-స్కిల్డ్ విషయంలో మా ప్రాంతంలో తాపీ మేస్త్రీలు వడ్రంగి వారు కూడా ఉన్నారు, కాబట్టి అటువంటి చేతివృత్తులు, కులవృత్తుల వారి స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లయితే మెరుగైన ఉపాధి వారికి లభిస్తుంది.

(At that juncture, Members, YSRCP raised slogans ‘We want Justice’)

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్‌మెంటు నిమిత్తం ఎక్కువ నిధులను కేటాయించడం, మన ప్రభుత్వ లక్ష్యం కూడా జాబులను ఎక్కువ క్రియేట్ చేసి నిరుద్యోగులకు ఉపాధిని కల్పించడమే కాబట్టి చాలా మంది నిరుద్యోగులు ఉంటున్నారు కాబట్టి, వారందరకీ కూడా ఇండస్ట్రియల్ బేస్ మీద గానీ, ఫార్మా గానీ, మెకానికల్ గానీ, ఎలక్ట్రికల్ గానీ, ఎలక్ట్రానిక్స్

గానీ కంప్యూటర్స్ మీద గానీ, నిరుద్యోగ యువతీయువకులను ఎంపిక చేసి వాళ్లందరి స్కిల్స్‌ని అప్‌గ్రేడ్ చేస్తూ శిక్షణనిప్పించి ఉపాధిని కల్పించాలి. అదే విధంగా రానున్న రోజుల్లో ఎవరైతే కళాశాలల నుండి బయటకొస్తున్నారో, ఆయా కళాశాలల్లో ఎడ్యుకేషన్‌ని స్ట్రెంగ్తెన్ చేసి వారి స్కిల్స్ పకడ్బందీగా ఉండేట్లు చూడటంతోబాటు అందరికీ ఉపాధిని కల్పించే విధంగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడంతోబాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా దీని మీద ఎక్కువ దృష్టి పెట్టి నియోజకవర్గంలో ఏయే రంగాలు ఉన్నాయో, ఉపాధి ఎక్కడ ఎక్కువ దొరుకుతుందనే ఆయా రంగాల మీద ప్రభుత్వం దృష్టి పెట్టి దానికి తగినట్లుగా ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, స్కిల్స్‌ని అప్‌గ్రెడ్ చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ఈ దశలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' కోర్టులను అవమానిస్తున్న ప్రభుత్వ *** నశించాలి' అంటూ నినాదాలను చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీ పద్ధతి మీరు ఒక్కసారి ఆలోచించుకోండి. ఎజెండాలో ఉన్న ఐటెమ్స్‌లో ఒక ఐటెమ్ అయిపోయి రెండో ఐటెమ్‌కి వెళ్లిన తర్వాత మళ్లా వెనక్కు వెళ్లి డిస్కస్ చేద్దామంటారు. ఎల్లుండికి పోస్ట్ చేశామంటే, ఎల్లుండిదాకా ఉండలేము ఇప్పుడే మాట్లాడదాం అంటారు. ఇది ఎంత వరకు కరెక్టండి, చెప్పండి.

(INTERRUPTIONS CONTINUED)

No it is not correct. Please go back to your seats.

MR.SPEAKER: The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 10.19 a.m.)

**ఉ. 11.50 (6)**

(స్వల్ప విరామం తరువాత సభ ఉదయం గం.11.59 ని.లకు మరల ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR SPEAKER: All the remaining Questions are postponed.

Papers including in the agenda are deemed to have been laid on the Table of the House.

*** Expunged as ordered by the Chair

## PAPER LAID ON THE TABLE

"A copy in each of 36th and 37th Annual Reports of Andhra Pradesh Civil Supplies Corporation Limited for the years 2010-2011 and 2011-2012 as required under Section 619-A of Companies Act,1956.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ/శ్రీమతి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆళ్ల రామకృష్ణా రెడ్డి గిడ్డి ఈశ్వరి, వి.రాజేశ్వరి, ఉప్పులేటి కల్పన, గౌరు చరితారెడ్డి, వి.కళావతి, పి.పుష్పా శ్రీవాణి, కె.జోగులు, కె.సర్వేశ్వరరావు, కె. శ్రీధర్‌రెడ్డి, పి.రాజన్నదొర, బి.ముత్యాలనాయుడు తదితరులు వారి వారి స్థానాల్లో నుంచి "we want justice, we want justice" అంటూ నినాదాలు చేస్తూ పోడియం దగ్గరకు చేరారు)

Yes, Minister for Civil Supplies........

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చే నినాదాల కొనసాగింపు, సభకు అంతరాయం)

**12.00** Noon **(7)**

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు) ః గౌరవనీయులైన సభాధ్యక్షుల వారికి, అధ్యక్షా తమ అనుమతితో 1959 కంపెనీల చట్టం సెక్షన్ 619-ఎ ననుసరించి, నేను 2010-11 మరియు 2011-12 సంవత్సరాలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ లిమిటెడ్ 36 మరియు 37వ వార్షిక ప్రతులను సభ ముందుంచుతున్నాను.

(పోడియం ముందుకు చేరుకున్న ప్రతిపక్ష సభ్యులచే " ప్రజాస్వామ్యాన్ని ***చేయవద్దు " "ప్రజాస్వామ్యాన్ని ***చేయవద్దు" "We want Justice, We want Justice" అంటూ నినాదాల కొనసాగింపు )

MR. SPEAKER: Now, we will move on to the Demands for grants for 2016-17.

I request the Minister for Agriculture to move the Demand No.27 – Agriculture and Demand 28 – Animal Husbandry and Fisheries.

SRI PRATHIPATI PULLA RAO, MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING, MARKETING AND WAREHOUSING, ANIMAL HUSBANDRY AND FISHERIES: Sir, I beg to move:

---

*** Expunged as ordered by the Chair

“That the Government be granted a sum not exceeding Rs.6705,41,98,000/- under Demand No.XXVII (27) – Agriculture.”

“That the Government be granted a sum not exceeding Rs.1341,22,95,000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries”.

MR. SPEAKER: Now, I request the Minister for Environment and Forests, Science and Technology and Co-operation to move the Demand No.30 – Co-operation.

( "చెయ్యద్దూ , చెయ్యద్దు ప్రజాస్వామ్యాన్ని *** చెయ్యద్దు" "చెయ్యద్దు చెయ్యద్దు ప్రజాస్వామ్యాన్ని *** చెయ్యద్దు" "We want Justice, We want Justice " అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాల కొనసాగింపు )

SRI BOJJALA GOPALAKRISHNA REDDY, MINISTER FOR EN VIRONMENT AND FORESTS, SCIENCE AND TCHNOLOGY AND CO-OPERATION: Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.153,61,31,000/- under Demand No.XXX (30) – Co-operation.”

MR. SPEAKER: Now, I request the Minister for Price Monitoring, Consumer Affairs, Food and Civil Supplies, to move the Demand No.38 – Civil Supplies Administration.

SMT. PARITALA SUNITHAMMA, MINISTER For PRICE MONITORING, CONSUMER AFFAIRS, FOOD And CIVIL SUPPLIES: Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.2746,13,46,000/- under Demand No.XXXVIII (38) – civil Supplies Administration.”

MR. SPEAKER: Demands are moved.

Cut motions from 12 - 37 are deemed to have been moved.

Now, the House is adjourned to meet again at 9.00 a.m. on Monday.

**(Then the House adjourned at 12.03 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 21st March, 2016)**

---

***Expunged as ordered by the Chair